



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 20 జులై 2025 పేజీలు 08
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మామడ,జులై19,సూర్య మేజర్ న్యూస్:**
మామడ మండలంలోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగాహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



( మిగితా.... 2లో )

# నాణ్యమైన పాలను సరఫరా చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నుండి నాణ్యమైన పాలను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ను సందర్శించి యూనిట్‌లో బల్క్ మిల్క్ కూలింగ్ యంత్రాలను, పాలను శుద్ధి చేసే యంత్రాలను పరిశీలించి పాలు సేకరించడం, సరఫరా చేస్తున్న వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పాడి పరిశ్రమ, సహకార సమాఖ్య, విజయ పాల డెయిరీ ఆధ్వర్యంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు పాలను సరఫరా చేయడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన పాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే పాలు పూర్తి పోషకాలతో నాణ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ నవీన్, సరఫరాదారులు నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్య జాతర గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషద్ హై స్కూల్ అంకోలీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రతినెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఆరోగ్య జాతర గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య జాతర కార్యక్రమంలో విద్యార్థులు గ్రామసభ, డ్రగ్స్ పై ప్రదర్శించిన ప్రదర్శనను తిలకించి అభినందించారు. స్టూడెంట్ చాంపియన్‌లకు సర్టిఫికెట్‌లు అందించారు .అనంతరం న్యూట్రిగార్డెన్ ఆరోగ్య తోట, వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి, బియ్యాన్ని పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చటిస్తూ భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థులతోనే సమాజంలో మార్పు, మంచి ఆరోగ్య అలవాట్లు,చెడు అలవాట్లు దరిచేరకుండా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి, భవిష్యత్తులో వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,



( మిగితా...2లో )

# గిరిజన విద్యార్థులకు

## మెరుగైన విద్య, వైద్యం అందించాలి

### - ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా




# కోడిగుడ్ల సరఫరా కొరకు

## ఈ నెల 21 నుండి దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసేందుకు ఈనెల 21వ తేదీ నుండి టెండర్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆన్ లైన్ టెండర్ల స్వీకరణ పై అధికారులు, గుత్తేదారులతో నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం అవసరమైన కోడిగుడ్లను తరపున చేసేందుకు టెండర్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరంలో అవసరమయ్యే 2 కోట్ల 6 లక్షల 33 వేల 123 గుడ్లను సరఫరా చేసేందుకు ఆన్ లైన్ ద్వారా టెండర్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

( మిగితా...2లో )

# రెవెన్యూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
రెవెన్యూ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, తిరస్కరణలు జరిగితే స్పష్టమైన కారణాలతో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమీకరించుకోవాలని సూచించారు. అలాగే, త్వరలో జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. మండలాల్లో, పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే&ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి

## - ఎస్పీ అఖిల్ మహాజన్

**మావల, జులై 19,సూర్య మేజర్ న్యూస్**



మావల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. రానున్నది ఎన్నికల సమయం ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. పట్టణంలో మరియు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వార్డుల,గ్రామాలకు కేటాయించిన విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలాంటి సమాచారం అయినా ముందుగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు అందే విధంగా సమాచార వ్యవస్థను



నిర్మించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క పోలీసు కు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు శుభ్రమైన యూనిఫామ్, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. స్టేషన్లో ఉన్న పాత వాహనాలపై తగు చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సిబ్బందిని కేటాయించి సత్వర న్యాయం అందించే విధంగా ప్రజలలో పోలీసు పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారితో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసి కోర్టులో కేసుల స్థితిగతులపై నేరస్తులకు శిక్షలు పడేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పోలీస్ స్టేషన్ నందు రోల్ కాల్ నిర్వహిస్తూ సిబ్బంది పనితీరును పరిశీలించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండిగ్స్ లేకుండా కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. క్రమశిక్షణతో , కష్టపడి పనిచేసే పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో రాత్రి సమయాలలో బీట్ సిస్టం సక్రమంగా నిర్వర్తిస్తూ ఎలాంటి దొంగతనాలు నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఎలాంటి సమాచారమైన అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గంజాయి, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. డయల్ 100 సిబ్బంది సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకొని బాధితులకు ఎలాంటి నష్టం చేకూర్చకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు ఎల్ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, యూనుస్, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్లు స్వయంగా భోజనం వడ్డించారు.తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు,మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య జాతర గ్రామసభలో

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులు డ్రగ్స్ పై చేసిన స్క్రిప్ట్ చాలా బాగుందని , మంచి ఆరోగ్య అలవాట్లతో చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకున్నారని,



చెడు వ్యసనాలకు బానిసై సరిగా చదువుకోలేక భవిష్యత్తులో ఎదగలేకపోయారన్న విద్యార్థులు చేసిన ప్రదర్శనను అభినందించారు.విద్యార్థి దశలోనే మంచి నడవడికతో,చదువు పై దృష్టి కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు ఎదగాలని,మరొకరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, అందుకు ఇప్పటి నుండే కష్టపడి చదవాలని, మంచి మార్గంలో నడవాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో గ్రామసభ ఎలా నిర్వహిస్తారు, గ్రామసభలో సమస్యల పరిష్కారం, అందులోని అంశాల పై స్క్రిప్ట్ వివిధ అంశాల పై ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అధికారి,ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

---

## గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్యం అందించాలి

### .. ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్యం అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఉమ్మడి జిల్లా ఆశ్రమ పాఠశాలల డీటీడీవో, ఏటీడీవోలు,ఎన్మ్లను ఆదేశించారు. శనివారం కేబి కాంప్లెక్స్ లోని సమావేశ మందిరంలోని ఒరియాంటేషన్ ట్రైనింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు, విద్యార్థినిలకు రక్తహీనత లేకుండా చూడాలన్నారు. అలాగే మోవా లడ్డూ, విటమిన్ 'సి' పాలిక్ యాసిడ్ వంటి టాబ్లెట్ లను వారంలో రెండు సార్లు మధ్యాహ్న బోజనం తరవాత ఇవ్వాలని సూచించారు. స్నానానికి వేడి నీళ్లు ఉండేలా చూడాలన్నారు. కొత్త హెల్త్ రిజిస్టర్ మొదలుపెట్టాలని, ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్యం, హేమోగ్లోబిన్ శాతని పరిశీలిస్తూ ఉండాలని ఎ న్ మ్ లను ఆదేశించారు.ఆశ్రమ పాఠశాలలో వార్డన్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని అన్నారు,ఆర్ఓప్లాంట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసురవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడి అంబాజీ, డిటీడిఓ. లు రమాదేవి,జనార్దన్,ఏడిఎం& హెచ్ఓ.కుడిమెత మనోహర్ , ఉమ్మడి జిల్లాల ఏటిడీఓలు, జిసిడిఓ.లు వార్డన్లు, ఎ న్ మ్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

**ఖానాపూర్ రూరల్ జూలై 19 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామంలో గల జెడ్.పి.ఎచ్.ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న తుమ్మ గూడెం, ఇప్పమాడ గ్రామాలకు చెందిన ఆరుగురు విద్యార్థులకు దాతలు గుండేటి గణేష్, కమ్మల ప్రకాష్, సాగి చంద్రహాస్ లు సైకిల్లను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తుమ్మ గూడెం, ఇప్పమాడ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వస్తున్న విషయం తెలుసుకొని వారికి సైకిల్లను పంపిణీ చేసినామని అన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.



## కోడిగుడ్ల సరఫరా కొరకు ఈ నెల 21 నుండి దరఖాస్తుల స్వీకరణ- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ నెల 21వ తేదీ నుండి ఆగస్టు 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు బిడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకుని అంతర్జాలంలో బిడ్ లను సమర్పించాలని తెలిపారు. సమర్పించిన బిడ్ ల హార్డ్ కాపీలను ఆగస్టు 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆగస్టు 7వ తేదీ ఉదయం 11:30 గంటలకు టెక్నికల్ బిడ్ లను తెరవడం జరుగుతుందని, ఆగస్టు 8వ తేదీ ఉదయం 11:30 గంటలకు ధరల బిడ్ తెరవడం జరుగుతుందని తెలిపారు. టెండర్లు సమర్పించే గుత్తేదారులు నిబంధనల ప్రకారం అవసరమయ్యే దృవపత్రాలను టెండర్లతో జతపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, విద్యాశాఖ అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ ధర్నాను విజయవంతం చేయండి

### - బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్

**వాంకిడి, జూలై 19 ,సూర్య మేజర్ న్యూస్**

మహాబోధి మహావిహార్ను భారతీయ బౌద్ధులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25, 26 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ మైదానంలో బౌద్ధ సంఘాలు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బౌద్ధ నాయకులు జిల్లా ప్రజలను కోరారు.భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్ మాట్లాడుతూ బిహార్లోని బౌద్ధ గయలో ఉన్న మహా బోధి మహా విహార్ నిర్వహణను బ్రాహ్మణుల చేతుల నుండి తొలగించి, భారతీయ బౌద్ధులకు అప్పగించాలని గత నాలుగు నెలలుగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆందోళనను ఢిల్లీలోకి మార్చినట్టు చెప్పారు.ఈ ధర్నాలో జిల్లావ్యాప్తంగా ఉన్న బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలపాలని వారు కోరారు. కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యాల మహేష్, రమాబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు లక్ష్మీబాయి జాడే, అంబేద్కర్ సంఘం నాయకులు భీమ్ రావు చునార్కర్, నూతన్ ప్రసాద్, దిలీప్, జాడే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్య అవశ్యకతను తెలుసుకోవాలి.

### - జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం

**మంచిర్యాల,జులై19, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరు విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలని, దైనందిన జీవితంలో చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం అన్నారు.శనివారం జిల్లాలోని




నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్ ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ అవకాశాన్ని ప్రజలకు తెలియజేసి అడ్మిషన్లు చేయడంపై జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, టాస్ పరిశీలకులు విజయకృష్ణ, భగీరథ, ఎ.సి.జి.ఈ. డామోదర్, సెక్టోరియల్ అధికారి చౌదరి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ టాస్ ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ చివరి తేదీని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, జిల్లా నుండి 2 వేల 500 మంది అడ్మిషన్ పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. బడి మధ్యలో మానివేసిన పిల్లలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ పనులు చేసుకునే వయోజనులకు చదువు ప్రాముఖ్యతను తెలిపి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి. పందు జనార్ధన్, బండ శాంకరి, సుమన్, మెప్మా టి.పి.ఎం.లు, ఓపెన్ స్కూల్ సెంటర్ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ బంద్ కు సిపిఎం మద్దతు: కూషన రాజన్న


**కాగజ్నగర్, జూలై 19, సూర్య మేజర్ న్యూస్:** ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49 నీ రద్దుచేయాలని కోరుతూ తేదీ ఈ నెల 21న ఆదివాసీ సంఘాలు తలపెట్టిన ఏజెన్సీ బంద్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 నీ వెంటనే రద్దు చేయాలనీ అయన కోరారు. కుమురం భీమ్ కన్జర్ వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో 339 గ్రామాల ఆదివాసీ ప్రజలు తమ ఊరికి భూములకు దూరం అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయి అని రాజ్యాంగంలో లోని 5వ



సెడ్యూల్ మరియు 1/70 పీసా చట్టాలను ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇచ్చారు అని మండిపడ్డారు. ఆదివాసులను తరిమి వేశాక తదనంతరం అడవిని ,అడవిలోని ఖనిజ,సహజ వనరులను అదానీ,అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అయన అన్నారు. అడవినే నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయం సహించరానిదనీ,ఆదివాసుల మనుగడ కోసం జరుగుతున్న జిల్లా బంద్ లో ఆదివాసులకు మద్దతుగా పార్టీ శ్రేణులు జిల్లా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిర్పూర్ నియోజక వర్గ ఇన్చార్జి ముంజ ఆనంద్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. సాయికృష్ణ,వి. సాయికృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో
# బోనాల పండగ సంబరాలు

**మందమర్రి, జులై 19, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో ఉపాధ్యాయునిలు బోనాలు ఎత్తుకోగా, విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలతో జయశంకర్ చౌరస్తా వరకు బాజా భజంత్రీలతో ర్యాలీ చేపట్టారు.





అనంతరం పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ రమేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, తెలంగాణ ప్రజల ఉనికిని మన ఐక్యమత్యాన్ని బోనాల పండుగ తెలియజేస్తుందని అన్నారు. ఈ బోనాల పండుగ ప్రాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను క న బ రి చా ర న్నా ర ం. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆ అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఆవరణలో శుక్రవారం భారతీయ మజ్దూర్ సంఘ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. భారతీయ మజ్దూర్ సంఘ్ మాజీ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం లో భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా పాత కమిటీని రద్దుచేసి,జిల్లా నూతన కమిటీ ని ఎన్నికైనట్టు భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ వెల్లడించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కుంటాల శంకర్, జిల్లా కార్యదర్శిగా మద్దూరి రాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా కిషన్ రెడ్డి, నీరటి సురేష్, సగ్గుర్తి ఆనందరావు,కోశాధికారి గగ్గూరి విశాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్ మహానంద్, సహాయ కార్యదర్శుగా, శశి, కొండు రాజేందర్, శాంతం సంపత్,కార్యవర్గ సభ్యులు, కోరకాని తిరుపతి,కళ,సహాజలు ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ నూతన జిల్లా అధ్యక్షులు కుంటాల శంకర్ మాట్లాడుతూ బి.ఎమ్.ఎస్. జిల్లా అధ్యక్షులుగా నన్ను ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులకు,జిల్లా కమిటీ సభ్యులకు, కృతజ్ఞతలు తెలుపుతూ, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా భారతీయ మజ్దూర్ సంఘము (బి.ఎమ్.ఎస్)ను బలోపేతం చేస్తూ కార్మిక హక్కుల సాధన



కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి బి.ఎమ్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్, జాతీయ నాయకులు మంద రవికాంత్, కన్స్ట్రక్షన్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ,జైపూర్ పవర్ ప్లాంట్,దేవాపూర్ పవర్ ప్లాంట్,సింగరేణి బొగ్గుగని కాంటాక్ట్,భవన నిర్మాణ,సంఘటిత, అసంఘటిత కార్మికులకు,పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో బోనాల పండగ సంబరాలు

**మందమర్రి, జులై 19, సూర్య మేజర్ న్యూస్** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో ఉపాధ్యాయునిలు బోనాలు ఎత్తుకోగా, విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలతో జయశంకర్ చౌరస్తా వరకు బాజా భజంత్రీలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ రమేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, తెలంగాణ ప్రజల ఉనికిని మన ఐక్యమత్యాన్ని బోనాల పండుగ తెలియజేస్తుందని అన్నారు. ఈ బోనాల పండుగ ప్రాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆ అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## హనుమాన్ ఆలయ షెడ్డునిర్మాణానికి
# భూమి పూజ -ఎమ్మెల్యే అని జాదవ్

**బేల, జూలై 19 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు చేశారు . అనంతరం హనుమాన్ మందిర షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు.



భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఇందిరమ్మ కాలనీవాసులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మండల కన్వీనర్ శివారెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, యువ నాయకుడు సాబ్లె సంతోష్, రాథోడ్ సురేందర్, గులాబ్, భూమయ్య తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం
# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**గుడిహత్నూర్ జులై 19: మేజర్ సూర్య న్యూస్:** విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలని సమయాన్ని వృథా చేయరాదని పోలీస్ కానిస్టేబుల్ సొగల సుధాకర్ అన్నారు. వారి తల్లి దండ్రులు స్వర్గీయ శ్రీ సొగల లక్ష్మి బాయి -బుచ్చన్నల జ్ఞాపకార్థం మండలంలోని కోల్హారి గూడలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం బ్యాగులు ,నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్ లను మండల విద్యాధికారి ఉదయ్ రావ్ చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పిల్లల్ని ప్రతి రోజూ బడికి పంపాలన్నారు. పిల్లలు బడిలో మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయుటకు కృషి చేయాలన్నారు. పేదరికాన్ని జయించుటకు ఏకైక మార్గం విద్య అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే భవిష్యత్తు లో ఉన్నత స్థానాల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు సొగల సుదర్శన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఉపారపు సత్యరాజ్ స్థానిక ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాకేష్,కోల్హారి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉష్కల గంగాధర్, తదితరులు ఉన్నారు.

# శ్రీరాంపూర్ జిఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్సు అధికారి సమావేశం

**శ్రీరాంపూర్ జూలై 19 సూర్య మేజర్ న్యూస్:** డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్



ఎం.శ్రీనివాస్ ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత రవాణా వీలైనంత ఎక్కువ చేయాలని అలాగే ఉపరితల గనులలో నిర్దేశిత ఓబి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని దీనికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు ఆయా గనుల విభాగాల అధికారులు ప్రణాళికతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మెహతా,ఎస్ఓటు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏజిఎం ఫైనాన్స్ బీభత్స, ఇంచార్జ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు కూర్మ రాజేందర్, శ్రీధర్, రవికుమార్, డిజీఎం ఐఈడి రాజన్న, ఏరియా వర్క్ షాప్ డిజిఎం రవీందర్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం ఫారెస్ట్ హరి నారాయణ, డీజీఎం లా శిరీష రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్ వివిధ గనుల మేనేజర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు.. యమ రేటు !



**- ఆషాఢమాసం బోనాల వేళ.. నాటు కోళ్లకు భలే గిరాకీ - అమ్మవార్ల మొక్కులకు, వన భోజనాల్లో ప్రత్యేకం - కిలో రూ.500, కోడికి రూ.700**



**లక్షెట్టిపేట, జూలై 19, సూర్య మేజర్ న్యూస్ :** వారం అంతా కూరగాయల భోజనం తిన్నా... ఆదివారం లేదా ఇంటికి బంధువులు వచ్చినా, ఏ చిన్న ఫంక్షన్ అయినా చికెన్ తప్పనిసరి, అయితే బాయిలర్ కోడి ఎంత తిన్నా.. నాటు కోడికి ఉండే రుచే వేరు. ఇక ఆషాడ మాసంలో బోనాల వేళ నాటు కోడికి ఉండే డిమాండ్ వేరు. అందుకే రేటు కూడా అదే రేంజ్లో ఉంటుంది. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకోవడం, వన భోజనాల సీజన్లో గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోడి కిలో రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు. కోడిని బట్టి ఒక్కోదానికి సుమారు రూ.700 నుంచి రూ.800 వరకు అమ్ముతున్నారు. మాంసం దుకాణాల్లో అయితే మేక మాంసం తీసుకునే వారికి కిలో రూ.600 నుంచి రూ.650 చొప్పున విక్రయిస్తున్నారు. మటన్ కంటే కోడి మాంసం కాస్త తక్కువే కావడంతో దిగువ, మధ్యతరగతి కోడికే మొగ్గు చూపుతారు. నాటు కోడిని కొనలేని పేదవారు పౌల్ట్రీ కోడి కిలో రూ.180 నుంచి రూ.210 వరకు పలుకుతుండడంతో బాయిలర్ కోళ్లనే మొక్కులు తీర్చుకునేందుకు వినియోగిస్తున్నారు. మార్కెట్లో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండడం, అందుకు అనుగుణంగా కోళ్ళ అందుబాటులో లేకపోవడం కూడా ధరలు పెరగడానికి ఓ కారణం. అయితే స్వయం ఉపాధి కింద ఐకేపీ ద్వారా మహిళలను నాటు కోళ్ల పెంపకం వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు కూడా కృషి చేస్తున్నాయి.

**నాటు కోళ్లనే అడుగుతున్నారు.**
**- పిట్టల వినీత్ కుమార్, కోళ్ల వ్యాపారస్తుడు, లక్షెట్టిపేట.**



ఈ సీజన్లో చాలా మంది కస్టమర్లు పౌల్ట్రీ కోడి మాంసం కంటే ఎక్కువగా నాటు కోడి మాంసంనే కావాలని అడుగుతున్నారు. మార్కెట్లో నాటు కోడికి మంచి డిమాండ్ ఉంది. ధర ఎక్కువ అయిన సరే నాటు కోళ్ళ కావాలని అడుగుతున్నారు. కానీ నాటు కోళ్ళ పెంపకం తగ్గిపోయే సరికి కస్టమర్లకు అనుకున్న సమయానికి కోళ్ళు అందించలేకపోతున్నాం.

## టైగర్ రిజర్వేషన్ రద్దు చేయాలి

**వాంకిడి జూలై 19,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఏర్పాటు చేయ నున్న టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఫారెస్ట్ ను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గం దినకర్ , కొల్లం సంఘం జిల్లా అధ్యక్షులు పాత్ర జలపతి డిమాండ్ చేశారు. జీవో 49 కు నిరసనగా శనివారం వాంకిడి మండలంలో లింబు గూడాలో




కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. గిరిజనులను, గిరిజనేతర పేదలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేయాలని కుట్ర తోనే జీవో 49 లో తీసుకువచ్చారని అన్నారు. కేంద్రంలో ని మోదీ సర్కార్ కు రేవంత్ రెడ్డి సర్కార్ తలవంచి ఈ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ చట్టం అమలు అయితే జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో ఉన్నందున జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, స్థానిక గిరిజనుల అభిప్రాయాలు, పేసా చట్టం అమలు చేయాల్సి ఉంటుందని కానీ ఇవన్నీ పట్టించుకోకుండా రాజ్యాంగ వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పులులు, అడవుల సంరక్షణ పేరుతో గ్రామాలను ఖాళీ చేయించే కాకురేట్ కంపెనీలకు అప్పజెప్పించుకుంది కుట్ర పడుతున్నా రని అన్నారు. వెంటనే చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి తిరుపతి, పాత్ర దేవరావు, సీడం జైతూ, ఆత్రం మారు, లక్ష్మణ్, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో
# సింగరేణి డైరెక్టర్ పర్యటన

**బెల్లంపల్లి, జులై 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియాలో శనివారం రోజున సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. ఉదయం జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతిని సమీక్షించారు. వర్షాలు కురిస్తే ఉత్పత్తి,



ఉత్పాదకత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరియా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఖైరిగుర ఓసి వద్ద వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను తనిఖీ చేశారు. బొగ్గు నిల్వలు, వర్షాలు కురిస్తే తీసుకోబోయే ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈస్ట్ వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. వట్టి వాగు పై నిర్మిస్తున్న రక్షణ కట్ట పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత గా త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు చెప్పారు. సాయంత్రం గోలేటి డిస్పెన్సరిని తనిఖీ చేశారు. ఫర్నిచర్, మందుల నిల్వల వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న విధానాన్ని వైద్యులు డైరెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల రకాలు, ఈ వర్షాకాలంలో నాట బోయే మొక్కలు, ప్రదేశాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమీప గ్రామాల ప్రజలకు కూడా మొక్కలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టు జీఎం కె. రాజమల్లు ,సెక్యూరిటీ అధికారి ఎన్. ఉమాకాంత్, డీజీఎం (సివిల్) ఎస్.కె మధీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జే. శంకర్, డా. మురళి, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల బంద్ ను జయప్రదం చేయండి



**గుడిహత్నూర్ జూలై 19 మేజర్ సూర్య న్యూస్:** ఆదివాసుల ఉనికి అస్తిత్వం మునుగడను దెబ్బతీసేలా టైగర్ కన్జర్వేషన్ ప్రాజెక్టును కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 21న ఆదివాసి సంఘాలు తలపెట్టిన బంద్ ను అన్ని వర్గాల ప్రజలు వాణిజ్య వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి సేన రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. శనివారం మండల కేంద్రంలోని గల జన విజ్ఞాన కేంద్రంలో ఆదివాసి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల రాజ్యాంగపరమైన చట్టాలు హక్కులను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.టైగర్ కన్జర్వేషన్ ప్రాజెక్టును కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరించటం ఎంతవరకు సమంజసం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివాసీల ప్రాణాల కంటే వన్య మృగాల ప్రాణాలు ఎక్కువ అయ్యాయి అని అన్నారు.టైగర్ కన్జర్వేషన్ పేరుతో ఆ ప్రాంతాన్ని పెట్టుబడదారులకు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ప్రభుత్వం జీఓ నెంబర్ 49 రద్దు చేసే వరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసిసేన నాయకులు మడి సాయి బాబా,రవి,కుంరం అనిల్ కుమార్, తాటి ప్రవీణ్,మడావి ఆనంద్, దుర్వ కోసే రావ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ మండలం పెర్కగూడ వద్ద జెసివన్ గార్డెన్లో తేది 25/07/2025 నాడు టీపీసీసీ రాష్ట్ర ఉప అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునీల్ కోరారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి సన్మానం

**సిరికొండ సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ ను శనివారం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ అధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి సిరికొండ మండల లో అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సిరికొండ మండలంలో చాలా చురుగ్గా పనిచేయాలని అన్నారు అలాగే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి



చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మానిక్ రావ్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**కాసిపేట, జూలై 19, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కాసిపేట ఉన్నత పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి సాంబమూర్తి బోనం దీపం వెలిగించి, స్వయంగా బోనం ఎత్తి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు. విద్యార్థులు పోతరాజు వేషాలు ధరించి నృత్యాలు చేయడం అందరినీ ఆకట్టుకుంది. సంప్రదాయ డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించి, వారిలో సమాజం పట్ల గౌరవాన్ని పెంచుతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



## పేదింటి విద్యార్థికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాకు చెందిన పేదింటి విద్యార్థికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ఐఐటి విద్యార్థి ఆత్రం వంశీకృష్ణకు 50 వేల రూపాయల చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



జిల్లాలోని కెరమెరి మండలం నిషాని గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి కుమారుడు ఆత్రం వంశీకృష్ణకు చెన్నై లో ఐ ఐ టి సీటు వచ్చినందున ఉన్నత చదువుల కోసం 50 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో చదివి అత్యున్నత విద్యాసంస్థ చెన్నై ఐఐటిలో సీటు సంపాదించడం గర్వకారణం అని,గిరిజన యువతకు ఆదర్శనీయమని అన్నారు. విద్యార్థి వంశీకృష్ణ చదువులో మరింత రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఈ. వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ


**గుడిహత్నూర్ జులై 19: మేజర్ సూర్య న్యూస్:** విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలని సమయాన్ని వృథా చేయరాదని పోలీస్ కానిస్టేబుల్ సొగల సుధాకర్ అన్నారు. వారి తల్లి



దండ్రులు స్వర్గీయ సొగల లక్ష్మి బాయి -బుచ్చన్నల జ్ఞాపకార్థం మండలంలోని కోల్హారి గూడలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం బ్యాగులు ,నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్ లను మండల విద్యాధికారి ఉదయ్ రావ్ చేతుల మీదగా పంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పిల్లల్ని ప్రతి రోజూ బడికి పంపాలన్నారు. పిల్లలు బడిలో మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయుటకు కృషి చేయాలన్నారు.పేదరికాన్ని జయించుటకు ఏకైక మార్గం విద్య అన్నారు.విద్యార్థులు పట్టుదలతో చదివితే భవిష్యత్తు లో ఉన్నత స్థానాల్లో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు సొగల సుదర్శన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఉపారపు సత్యరాజ్ స్థానిక ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాకేష్ , కోల్హారి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉష్కల గంగాధర్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ

**బెల్లంపల్లి, జూలై 19, సూర్య మేజర్ న్యూస్:** ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పెన్నులు, నోట్ బుక్స్, పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు కనీస అవసరలైన వస్తువులను



అందించి వారి కళ్లలో ఆనందాన్ని నింపిన ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటిమురళి మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, వరద రాబర్ట్, జాన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకర్ రమేష్, టీచర్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్

**కాసిపేట, జులై 19, సూర్య మేజర్ న్యూస్** మందమర్రి ఏరియా కాసిపేట - 2 వ గనిలో శుక్రవారం



ఏఐటియూసి ఆధ్వర్యంలో ఫిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య హాజరై ప్రసంగించారు. ఈ నెల 9 వ తేదీన జరిగిన జేఏసీ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఒక్క రోజు సమ్మెను విజయవంతం చేసిన ఉద్యోగులందరికి ధన్యవదాలు తెలిపారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలిచిన తర్వాత యాజమన్యంతో స్ట్రక్చర్ మీటింగులు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు చెల్లించాలని, కార్మికులు ఎదురుచూస్తున్న సొంతింటి పథకాన్ని త్వరగా అమలుపరచాలని యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు. యూనియన్లోకి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గని మేనేజర్ లక్ష్మీ నారాయణ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ ధాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, గని కమిటీ ఉపాధ్యక్షులు నరసయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వెంకటేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ లో పోలీసుల కార్టన్ సెర్చ్

### - ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం

**జన్నారం, జూలై 19, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల గాంధీ నగర్ కాలనీలో శనివారం ఉదయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు



పోలీసులు కర్టెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కర్టెన్ సెర్చ్ లో భాగంగా కాలనీలో ఉన్న ఇండ్లను పోలీసులు సోదాలు చేశారు. ఐదు లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకోగా, 100 లీటర్ల గుడుంబా వాష్ని ధ్వంసం చేసి పలువురిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఎలాంటి కాగితాలు లేని పలు వాహనాలను, అలాగే నెంబర్ ప్లేట్ లేని బైక్లను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను ఉద్దేశించి సీఐ రమణమూర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి సేవించి ప్రాణాన్ని నష్టం చేసుకోవద్దన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను చాలా గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ ను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు మంచిర్యాల డిసిపి ఎగిడి భాస్కర్, ఏసీబీ ప్రకాష్ ల పర్యవేక్షణలో శాంతి భద్రతలు, గంజాయి నిర్మూలనలో భాగంగా నిర్వహించడం జరిగిందని సిఐ రమణమూర్తి తెలిపారు. ఈ గార్డెన్ సెర్చ్ లో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు గొల్లపల్లి అనూష, తహిజుద్దీన్, రామయ్య లక్షెట్టిపేట్ ఆప్కారి ఎస్సై గొల్లపల్లి మౌనిక, అటవీ అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో బోనాలు, గోరింటాకు పండుగ వేడుకలు

**కాసిపేట, జులై 19, సూర్య మేజర్ న్యూస్** కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో బోనాలు,



గోరింటాకు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి-సంప్రదాయాలను చాటిచెప్పే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థినులు అమ్మవారి, విద్యార్థులు పోతురాజు వేషధారణలో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ కలీల్, ఉపాధ్యాయులు చైతన్య, స్రవంతి, స్వప్న రాణి, సంయుక్త, సుష్మా మాధురి, భాగ్యశ్రీ, అనిత, నాగమల్లయ్య, గణేష్, మోహన్, శంకర్, రాకేష్,ప్రవీణ్, రవి, అశోక్, పిడీ శ్రీనివాస్, నరహరి, మహేశ్వరి, రేణుక, పద్మజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నెంబర్ 49ను రద్దు చేయాలి

**బేల, జులై 19, సూర్య మేజర్ న్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీ సభ్యులు తహసీల్దార్ రఘూనాథ్ రావ్ కి వినతి పత్రం



అందజేశారు.ఈ సందర్బంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందకుమార్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరుతో ప్రభుత్వాలు తీసుకొచ్చినా జీవో నంబర్ 49 ద్వారా ఆదివాసీ గ్రామాలు కనుమరుగవు తాయని అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జీవోను రద్దుచేయాలని లేని పక్షంలో అందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కోరంగే సోనే రావు, పెందుర్ రాందాస్, కుశల్ రావ్,మెస్రం జంగు,మాడవి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల సందర్శన

**కాసిపేట, జులై 19, సూర్య మేజర్ న్యూస్** కాసిపేట మండలంలోని రేగుల గూడెం ఆశ్రమ పాఠశాలను మండల ప్రతేక అధికారి, పాఠశాల సూపర్ వైజింగ్ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ శనివారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు ఉన్న భోజనం అందించాలని, వంటకు తాజా కూరగాయలు, నిత్యవసర వస్తువులు ఉపయోగించాలని సూచించారు.తరగతి గదిలోని విద్యార్థులను ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఉపాధ్యాయులు కొండు జనార్ధన్, సుమన్, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాథోడ్. బాపురావు

**సిరికొండ సూర్య మేజర్ న్యూస్ :** సిరికొండ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన షేక్. సమాద్ సేట్ కుటుంబ సభ్యులను,ఎగిడి నడిపి మల్లేష్ కుటుంబ సభ్యులకు బోథ్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ శనివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కోటేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగుబాపు,ప్రకాష్,మండల అధ్యక్షులు షేక్ ఇమామ్,ఎక్స్ ఎంపీటీసీ మాధవ్ పటేల్,ప్రధాన కార్యదర్శి నవీన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రంజాన్,చౌహన్. కిషన్ పటేల్, రషీద్,లక్ష్మణ్,మల్లేష్,దత్తు,అశోక్, ఫరూక్, ఆఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చేపల వల కాళ్ళకు చుట్టుకొని యువకుడు మృతి

సారంగాపూర్, జూలై 20, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని పోట్యా గ్రామానికి చెందిన పోటెండ్ల భూమేష్ (34) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చేపల వల కాళ్ళ కు చుట్టుకొని మరణించినట్లు సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పోట్యా గ్రామ శివారు స్వర్ణ ప్రాజెక్టు వెనుక భాగం నీటిలో శుక్రవారం రోజు చేపలు పట్టడానికి వెళ్ళిన భూమేష్,తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు శనివారం రోజు స్వర్ణ ప్రాజెక్టు వెనుక భాగంలో వెతుకగా నీటిలో చేపలు పట్టే వల కాళ్లకు చుట్టుకుని చనిపోయి ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు.మృతుడి తండ్రి నడిపన్నా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## జాతరకు వచ్చే భక్తులు భక్తి, శ్రద్దలతో శాంతియుత వాతవరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలి

## విధులకు హాజరయ్యే పోలీస్ సిబ్బందికి సూచనలు

### - బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

రామకృష్ణాపూర్, జులై 19, సూర్య మేజర్ న్యూస్

గాంధారి మైసమ్మ జాతరకు వచ్చే భక్తులు పోలీస్ వారికి సహకరిస్తూ,భక్తి, శ్రద్దలతో శాంతియుత వాతవరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలి అని ఏసిపి రవికుమార్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపు అనగా ఆదివారం రోజున బొక్కలగుట్ట వద్ద



గల గాంధారి మైసమ్మ దేవాలయంలో బోనాల జాతర పెద్ద ఎత్తున జరుగుతుందనీ, ఈ జాతరకు చుట్టూ పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారని, జాతరకు వచ్చు భక్తులు క్యూ-లైన్ లో వెళ్లి దర్శనం చేసుకోవాలని,అదేవిధంగా డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. జాతరకు వాహనాలలో వచ్చు భక్తులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రాంగ్ రూట్ లో రాకూడదని, వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పెట్టుకోవాలని, వాహన పూజలో వాహనాలను సరైన పద్దతిలో పెట్టి పూజ అనంతరం పార్కింగ్ ఏరియాలో పెట్టుకోవాలని అన్నారు. మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి మాట్లాడుతూ.. సిబ్బంది అందరు తమకు కేటాయించిన డ్యూటీనీ సక్రమంగా ఎలాంటి పొరపాటు చేయకుండా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులు డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి సహకరించాలని, భక్తులు స్వేచ్ఛ వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, జాతర ముగిసిన తరువాత భక్తులు అందరు సురక్షితంగా ఇండ్లలోకి వెళ్లాలని సిఐ శశిదర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీఐ ఆకుల అశోక్, సీఐ హనుక్, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్, బెల్లంపల్లి సబ్ -డివిజన్ లో గల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను అనిల్ జాదవ్ ను సన్మానించిన గుబిడిపల్లె గ్రామస్తులు

నేరడిగొండ జులై 19 సూర్య మేజర్ న్యూస్ : బీంపూర్ మండలంలోని పాలోది గ్రామం నుండి గుబిడిపల్లె వరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ 10 లక్షల నిధులతో మొరం రోడ్డు మంజూరు చేయించారు. రోడ్డు



మంజూరు చేయించినందుకు గుబిడి పల్లె గ్రామస్తులు ఎమ్మెల్యే నివాసంలో అనిల్ జాదవ్ ను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంతోష్ గంగయ్య లింభాజీ కృష్ణ అశోక్ జామిడి అశోక్ ప్రజలు తదితరులు ఉన్నారు.

## తాండూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ

-ఆస్పత్రిలో సమయపాలన పాటించకుండా డ్యూటీకి రాణి డాక్టర్లపై సీరియస్

-రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

-ఎమ్మెల్యేపవార్ రామారావు పటేల్

నేరడిగొండ జూలై 19 సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించకుండా నిర్లక్ష్యం వయిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడంతో డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నిర్మల్ డి ఎం హెచ్ ఓ ఆఫీసర్ కు ఫోన్ చేసి విధులకు రాని డాక్టర్లకు హెచ్చరిక జారీ చేయాలని తెలియజేశారు. డి ఎం హెచ్ ఓ ఆఫీసర్ని క్యాంపు కార్యానికి వచ్చి తనను కలవాలని ఆదేశించారు. వైద్య సేవలో నిర్లక్ష్యం వహించి



పేద రోగుల ప్రాణాలతో చెలగాటమాడితే చేయించేది లేదన్నారు. ఆస్పత్రిలో 9 గంటలకు వార్డులు శుభ్రం చేస్తున్న సిబ్బందిని నిలదీశారు. ఆస్పత్రి ఓపి ప్రారంభమైన తర్వాత శుభ్రం చేస్తారా అని శానిటేషన్ సిబ్బంది ప్రశ్నించారు. ఆస్పత్రిలో ఉదయం ఏడు గంటల లోపే అన్ని వార్డులను ఆస్పత్రి ఆవాలను శుభ్రం చేయాలని పరిశుభ్రత పాటించకుండా చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఆస్పత్రిలోని వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇకపై రోగులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని డాక్టర్లను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. ఈ ఆస్పత్రి తనిఖీలు ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## జూలై 21న మంత్రి వివేక్ చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ

రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్

క్యాతనపల్లి మున్సిపాలిటీ లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ ఈనెల 21వ తేదీన కార్మిక శాఖ మంత్రివర్యులు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా మందమర్రి లోని సాయిమిత్ర గార్డెన్స్ లో జరుగుతుంది అని పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి పథకాల అమలుకు రేషన్ కార్డు ప్రామాణికమైనదిగా గుర్తించి అర్హులకు నూతన రేషన్ కార్డులు ఇచ్చే బృహత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని,వీటితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సులువుగా అందించటం వీలవుతుందని తెలియజేశారు. రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులు అప్రూవయ్యాయని, తొలి విడతగా సుమారు



650 నూతన రేషన్ కార్డులను మంత్రి సోమవారం లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు వివేక్ వెంకటస్వామి విశేషమైన కృషి చేస్తున్నారని కొనియాడారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి,అధికారులు దృష్టికి తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, గండి కుమార్ గౌడ్, కట్ల రమేష్, కుర్మ సురేందర్, సంఘ రవి, వెంకట్ రెడ్డి, వీరాస్వామి, రవీందర్, రామకృష్ణ, రాంసాయి, లచ్చులు, గుర్రం శ్రీనివాస్, నగేష్, కుర్మ సిద్దార్థ్, హరిప్రసాద్, భాస్కర్,తేజ, సాయి,మహిళా నాయకురాళ్లు పుష్ప, రాజేశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భైంసా టౌన్,జూలై 19,సూర్య మేజర్ న్యూస్

ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పాటుపడతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శనివారం బైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో బైంసా డివిజన్ కు చెందిన ఆర్ఎంపీలు అంతా వచ్చి తమపై అధికారులు దాడులు ఆపేలా చూడాలని వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీల పట్ల వేధింపు చర్యలకు పాల్పడవద్దని అన్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు సైతం ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించకుండా వైద్య సేవలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జిల్లా అధికార యంత్రాంగంచే ఆర్ఎంపీ లకు శిక్షణ తరగతులపై అధికారుల తో మాట్లాడిఇస్తానని చెప్పారు. సమావేశం లోనే డిఎంఅండ్‌హెచ్ఓ తో ఆయన ఫోన్లో మాట్లాడారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలే తప్ప, ఆర్ఎంపీలు అందర్నీ ఇబ్బంది పెట్టడం సరికాదని సూచించారు. ఆర్ఎంపీల సంఘం భైంసా డివిజన్ అధ్యక్షులు ఆశమొల్ల మోహన్ కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఆర్ఎంపి డాక్టర్లకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్



మాట్లాడుతూ..ప్రభుత్వం ఆర్ఎంపీల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. సంవత్సరాల నుండి తమ వృత్తి వైద్య వృత్తి అని ఆర్ఎంపీ లపై దాడులు చేయడం సరికాదన్నారు. చేశారు. ఆర్ఎంపీ లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ తడాఖా ఏంటో చూపిస్తామన్నారు.



సమావేశంలో నాయకులు, డివిజన్ కు చెందిన ఆర్ఎంపీలు పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షులు మోహన్, జిల్లా కార్యదర్శి పోశెట్టి, జిల్లా గౌరవ సలహాదారు గంగాధర్, ముధోల్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, భైంసా మండల అధ్యక్షులు అర్జున్, కుబీర్ మండల అధ్యక్షులు శంకర్,తానూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్, లోకేశ్వర్ అధ్యక్షులు గంగాధర్, కుంటాల అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులు పోగొట్టుకున్న

# ఫోన్లు అందజేత

**- మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.**

**- జిల్లాలో ఇప్పటివరకు 900 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా నందు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 20 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 109 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగిందని మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 109 మొబైల్ ఫోన్లు (దాదాపు 16 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 900 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.




బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు రిపేరింగ్ దుకాణాల యజమానులు మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు హర్యానా, మహారాష్ట్ర లలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. ఈ అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ప్రత్యేక బృందం సభ్యులు ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎస్ సంజీవ్, ఎం ఎ రియాస్, మజీద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21 న బంద్ కు సహకరించాలి

**- తుడుం దెబ్బ నాయకులు డిమాండ్**

**- తహశీల్దార్ తుకారాం వినతి పత్రాలు సమర్పించిన ఆదివాసీ నాయకులు.**

**సిరికొండ ,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగంలో పొందుపరచిన ఆదివాసీ చట్టాలను హక్కులను జీవోలను ఉల్లంఘిస్తూ అక్రమంగా తీసుకువచ్చిన జీవో నం 49 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ కు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆదివాసీ సంఘాలు పిలుపు నిచ్చారు. అందులో భాగంగా శనివారం సిరికొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ తుకారాం పోలీస్ స్టేషన్లో ఏఎస్సై కలిసి తుడుం దెబ్బ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈ నెల 21 న జరిగే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ కు సహాయ సహకారాలు అందించి పూర్తి స్థాయి బంద్ కు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్, రిమ్మ రాయి సెంటర్ సర్మిడి తోడసం అమృత్ రావ్,కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నక్ పాండు, రీమ్మ మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్,పెందుర్ భగవంతు రావ్, మాజీ సర్పంచులు లచ్చు,మహదు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, ఆదివాసీ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉచ్ఛత శిక్ష ప్రోత్సాహం యోజన ద్వారా డిగ్రీ విద్యార్థులు కు స్కాలర్షిప్.

**మంచిర్యాల టౌన్, జులై 19,సూర్య మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి ఉచ్ఛత శిక్ష ప్రోత్సాహం యోజన ద్వారా ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలు పరీక్షలో 80% కి పైగా మార్కులు సాధించిన వారు మెరిట్ స్కాలర్షిప్ పొందడానికి అర్హులు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల వి చక్రపాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం అందించే ఈ ఉపకార వేతనం డిగ్రీ విద్యార్థులకు మొదటి మూడు సంవత్సరాలకు రూపాయలు 12 వేల చొప్పున,పీజీ విద్యార్థులకు 4,5 సంవత్సరాలలో రూపాయలు ఇరవై వేల చొప్పున ఉపకార వేతనంగా లభిస్తుంది అని తెలిపారు.ఇతర ఏ స్కాలర్షిప్ పొందని వారు,తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి నాలుగున్నర లక్షల లోపు ఉన్నవారు ఈ స్కాలర్షిప్ కు అర్హులు అన్నారు.ఎంపికైన విద్యార్థులు ప్రతి సంవత్సరం 50% పైగా మార్కుల్ని సాధించాల్సి ఉంటుంది అని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థి కాలేజ్ లో బోనాల సందడి

**ఆదిలాబాద్ జులై 19,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక విద్యార్థి కళాశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపారు విద్యార్థినిలు ఆట



పాటలతో అమ్మవారికి బోనాలని సమర్పించారు చూడచక్కగా అమ్మవారిని అలంకరించి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, అధ్యాపకులు వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్ కుమార్, నర్సింగ్, చంద్రశేఖర్, హేమలత, బేబీ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్ను సన్మానించి వినతి పత్రం ఇచ్చిన వస్త్ర వ్యాపారులు

**కాగజ్నగర్, జులై 19, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్నగర్ మున్సిపల్ కమీషనర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏల్పుల రాజేందర్ ను శుక్రవారం కాగజ్నగర్ పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమీషనర్ ను శలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మేయిన్ మార్కెట్లో నెలకొన్న సమస్యలను వారికి వివరించారు. మొన్న కురిసిన వర్షానికి నాళాలు చాలా సంవత్సరాల కింద ఇరుకుగా కట్టినవి కావున వర్షపు నీరు పోక అందరి వ్యాపార సముదాయాలలోకి డ్రైనేజీ నీళ్లు చొరబడి చాలామంది వ్యాపారులు నష్ట పోయారని ఈ విషయంపై కమిషనర్ స్పందించి నూతనంగా నాళాలను పెద్దవిగా నిర్మించాలని, అలాగనే ఎవరు కూడా నాళాలను, ప్రభుత్వ భూములను కబ్జాలు చేయకుండా కాపాడాలని వారు వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షులు వడ్నాల వెంకన్న,సభ్యులు రామగిరి శేఖర్,వెనగంటి శ్రీనివాస్, రాచర్ల మధూకర్, నల్ల శ్రీనివాస్, సోను తదితరులున్నారు.



## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**ఖానాపూర్ రూరల్ ,జూలై 19 ,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించినారు.




సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు తయారుచేసిన ఆహార పదార్థాలను, వివిధ రకాల ఉత్పత్తులను ఇందులో ప్రదర్శించినారు. పట్టణ ప్రముఖులు, ప్రజలు ఫుడ్ ఫెస్టివల్ ను సందర్శించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యుల తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను, వస్తువులను కొనుగోలు చేసినారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుభాష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్రవంతి లు ఫుడ్ ఫెస్టివల్ ను ఉద్దేశించి మాట్లాడినారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు ఆరపదార్థాలు, వివిధ రకాల ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టాలని అన్నారు. వివిధ రకాల ఉత్పత్తుల తయారీపై త్వరలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, మెప్మా సిబ్బంది రాజేందర్, నారాయణ, వరలక్ష్మి, రాజు, మంగమ్మ, సులోచన, రాజలింగం, రమాదేవి, లావణ్య, వరలక్ష్మి, రామలక్ష్మి,సునిత తదితరులు ఉన్నారు.

## ఆర్య స్కూలులో బోనాల పండుగ

**ఖానాపూర్ రూరల్ జూలై 19 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఆర్య స్కూల్లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించినారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తుకోగా, విద్యార్థులు పోతరాజు వేషం ధరించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## హాస్టల్ ను తనిఖీ చేసిన డిప్యూటీ తహసిల్దార్ సరిత.

**కాగజ్నగర్, జూలై 19, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్ ఆర్ ఓ కాలనీలో గల కస్తూర్బా గాంధి



బాలికా విద్యాలాయమును కాగజ్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ సరిత శనివారం అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినీలతో మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టిక ఆహారం పెట్టకున్న, ఇంకేమైనా మీకు సమస్యలు ఉంటే నాకు వెంటనే సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు ఆమె తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కాగజ్నగర్, జూలై 19, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని మెయిన్ మార్కెట్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాసరి సోమయ్య ఇటీవల అనారోగ్య బారిన పడి చనిపోవడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఈరోజు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆయన పరామర్శించిన వారిలో మృతుని పెద్ద కుమారుడు సీనియర్ పాత్రికేయులు,(టీ.వి.5.) ప్రముఖ వస్త్ర వ్యాపారి అయిన దాసరి లక్ష్మణ్ ను, అలాగే మృతుని ఇంకో కుమారుడు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సేల్స్, అండ్ సర్వీసింగ్



దిగ్గజమైన దాసరి శ్రీనివాసును, మరియు వారి కుటుంబ సభ్యులను వారి వ్యాపార సముదాయములో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోనేరు యువసేన నాయకులు వనమాల రాము, బంక శివ, వెల్దండి వంశీ, ప్రముఖ వ్యాపారులు కమల్ కిషోర్ బంగ్, మిట్టపల్లి సురేష్, నూతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల అక్రమ బదిలీలు నిలుపుదల చెయ్యాలి

## -టిబిజికెఎస్ నాయకులు

**మందమర్రి, జులై 19, సూర్య మేజర్ న్యూస్**

రామగుండం రీజియన్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సింగరేణి కార్మికులను సింగరేణి యాజమాన్యం అక్రమంగా బదిలీ చేయడాన్ని టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జె రవీందర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ రాజశేఖర్ లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని పరిధిలోని సింగరేణి కార్మికులు మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, ఎర్ర కొమురయ్య లను సింగరేణి యాజమాన్యం అక్రమంగా మణుగూరు కు బదిలీ చేయడాన్నీ వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి సంస్థ ప్రతి ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తూ వేలకోట్ల రూపాయల లాభాలు రావడానికి ఎంతగానో శ్రమిస్తున్న కార్మికులను, కార్మిక నాయకులను విజిలెన్స్ దాడుల పేరుతో అక్రమ బదిలీలు చేయడం పట్ల యాజమాన్యం తీరుపై వారు తీవ్రంగా మండి పడ్డారు. అక్రమ బదిలీలు రాజకీయ



ఒత్తిళ్ళ మేరకే జరిగాయని, సింగరేణి యాజమాన్యం రాజకీయ ఒత్తిళ్లకు కార్మికులను, కార్మిక నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ద్వార సంస్థలో పారిశ్రామిక అశాంతికి దారితీస్తుందని వారు హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, నాయకులు శాశ్వతం కాదని, ఎల్లప్పుడు ఉండేది కార్మికులు కార్మిక నాయకులు అధికారులు, సింగరేణి సంస్థ మాత్రమేననే యదార్థాన్ని యాజమాన్యం గ్రహించాలని వారు కోరారు. కార్మిక వర్గంపై యాజమాన్యం రాజకీయ నాయకుల జులుం ఏంటని వారు ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కాపాడుకునేది కార్మికులు, కార్మిక నాయకులు, అధికారులు మాత్రమేనని రాజకీయ నాయకులు కాదని వారు స్పష్టం చేశారు. ఆకాశ రామన్న ఉత్తరాల పేరుతో కార్మిక వర్గం పై విజిలెన్స్ దాడులు పెరిగాయని ఎలాంటి ఆధారాలు లేకున్నా విచారణ పేరుతో కార్మికులను వేదనకు గురి చేస్తున్నారు. ఇంక్రిమెంట్లు కట్ చేస్తు, ఇతర ఏరియాలకు బదిలీలు చేసి, కార్మిక కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలోనే బొగ్గు పరిశ్రమ ఎంతో మంచి పేరు తెచ్చుకున్న చైర్మన్ బలరాం నాయక్ ఈ ముగ్గురు కార్మికుల అక్రమ బదిలీలను రద్దు చేసి వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని, సింగరేణిలో పారదర్శకతను నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

# ఎయిమ్స్ హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు

**నస్పూర్, జులై 19, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ లోని ఎయిమ్స్ హై స్కూల్ లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.



విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజుల వేషాలు ధరించి నృత్యాలతో అలరించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బోనాలతో డప్పు చప్పులతో నృత్యాలతో పాఠశాల నుండి స్థానిక పోచమ్మ గుడికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మైదం రామకృష్ణ మాట్లాడుతూ, బోనాల పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు తూడి రమణారెడ్డి, కోరెపు రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు స్థానికులు కోటగిరి రాజయ్య, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సోన్, జులై 19 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేయడం నీకు తగదని, ఖబర్దార్ మహేశ్వర్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్న ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. అలాగే మీటింగులో తెలంగాణ రాష్ట్రగీతం ఆలపించే సమయంలో అహంకారంగా కూర్చుండి ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిశుమందిర్ ఆచార్యులకు శిక్షణ తరగతులు

**భైంసా టౌన్,జూలై 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలో శని,ఆదివారాలలో పూర్వ ప్రాథమిక నర్సరీ నుండి 2 వ తరగతి బోధించే ఆచార్యులకు ఆదిలాబాద్ విభాగ్ శిక్షణ తరగతులను దక్షిణ మధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ మాన్యశ్రీ రావుల సూర్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులలో విద్యావిషయక నైపుణ్యాలను నిర్మాణం చేయడానికి ఎలాంటి యాక్టివిటీస్ విద్యార్థులకు నేర్పించాలో ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విభాగ్ శైక్షనిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్,నిర్మల్ జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్,జిల్లా కార్యకారిని డాక్టర్ నాగేష్,పాఠశాల అధ్యక్షులు కొండ గంగాధర్ గౌడ్,కోశాధికారి కటకం సాయినాథ్,ప్రాంత సంగీత ప్రముఖ్ సాయినాథ్, పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్,ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఘనంగా బోనాల సంబరాలు

**లక్షెట్టిపేట, జూలై 19, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజుల వేషాలు ధరించి నృత్యాలతో అలరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బోనాలతో డప్పు చప్పులతో నృత్యాలతో పాఠశాలలో సందడి నేలకోంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎం. అశ్విని మాట్లాడుతూ.. బోనాల పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ డీన్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ శైలజ, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ అశ్విని, పిఈటీ రమేష్ , టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోరింటాకు సంబరాలు

**లక్షెట్టిపేట, జూలై 19, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. యశోదర మాట్లాడుతూ..ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది ఒక సాంప్రదాయం దీనికి అనేక ఆరోగ్య, సాంస్కృతిక కారణాలు ఉన్నాయన్నారు. ఆషాఢ మాసంలో వర్షాల కారణంగా చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంది. గోరింటాకు చర్మాన్ని చల్ల బరిచి ఇన్ఫెక్షన్లను నివారిస్తుందన్నారు. అంతేకాకుండా, ఇది స్త్రీల సౌందర్యానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**లక్షెటిపేట, జూలై19, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.మహిళలు




ఇంటి నుంచి పవిత్రముగా ఒక్క పొద్దులతో వండిన బోనాలతో భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి ఆలయానికి మహిళలు తలపై పెట్టుకొని ఊరేగింపుతో వెళ్తూ, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు పండలని, సకాలంలో వర్షాలు కురవాలని, ఆరోగ్యం గా బాగుండాలని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో చీకటి తిరుపతి, సిరవేణి శంకర్, తండబోయిన దేవేంద్ర, విజయ్, కంకణాల రాజు, గడ్డం కొమరయ్య, తండబోయిన శ్రీకాంత్, కంకణాల సచిన్, చొప్పరి శ్రీనివాస్, ఇప్పల తిరుపతి, అర్జున్, చీకటి సతీష్, గడ్డం చంద్రమౌళి, కంకణాల రాజు, పిట్టల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు యూరియా ఎందుకివ్వరు?

## తునికాకు బకాయిలు వెంటనే చెల్లించాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రవీణ్ కుమార్

**కాగజ్నగర్ టౌన్ జూలై 19 సూర్య మెజర్ న్యూస్**

రైతుల సమస్యలు పరిష్కరించకుండా నేనే ఇంకా పదేళ్లు సిఎం గా ఉంటానని ముఖ్యమంత్రి ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ప్రభుత్వం గత 5 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు



యూరియ పంపిణీ ఆపేయడం సరికాదన్నారు. శనివారం చింతల మానెపల్లి మండలం డబ్బా గ్రామంలో యూరియ పంపిణీ కేంద్రంలో రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి 2 యూరియా బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకటే ఇస్తున్నారని,అవి కూడా సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ఇంకో ఐదు రోజుల్లో యూరియ అందకపోతే పంట నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు కావలసినంత యూరియ సకాలంలో అందేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలోనే రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. తునికాకు బకాయిలు వెంటనే చెల్లించాలని గ్రామాల్లో చాలా మంది ఆదివాసులు తునికాకు సేకరించి ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తే ఏడాది దాటినా ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,మండల కన్వీనర్ గోమాసె లహెంచు, నాయకులు నక్క మనోహర్, శ్రీనివాస్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 22న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## తహసిల్దార్ మధుకర్

**కాగజ్ నగర్ , జూలై 19, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలమునకు



సంబంధించిన 58 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాధిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కాగజ్నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 22 మంగళవారం రోజున సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు కాగజ్నగర్ తహసీల్దార్ మధుకర్ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.